**Best Practice**

# "BLOOD GROUPING"

**I Year Students – 2018-19**

**Department of Zoology**

**11th - 14th July, 2018**





Students for identification of Blood grouping








Dr. V. Narayana Rao, Principal at the Zoology Lab for observing the blood grouping




Students collecting the blood drops




Collecting the blood drops from the students






Placing the Blood drops on Porcelain tile





Students identifying the blood group



Dr. V. Subhashini, Head, Dept. of Zoology explaining about the identification of blood group



Students registering for blood group





Collecting the blood drops from the faculty of KBNC



Dr. V. Narayana Rao, Principal, Dr. V. Subhashini, Head, Dept. of Zoology, Sri V. Seshagiri Rao, Lecturer in Commerce, Dr. M. v. Srinivasa rao, Convenor, Red ribbon Club, Dr. K. Siva Prakasa Rao, Lecturer in Commerce, Sri D. Pavan Kumar, Lecturer in Commerce at the blood grouping

# PAPER CLIPPINGS



కేబీఎన్ కళాశాలలో రక్త పరీక్ష చేయించుకుంటున్న విద్యార్థి

## రక్తదానం ప్రాణదానం

**వన్‌టౌన్, జూలై 18:** రక్తదానం ప్రాణదానంతో సమానమని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. ఆ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుల సహకారంతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్, రక్తదానంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ రక్తదానం చేసే విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికి తమ బ్లడ్ గ్రూప్ తెలిసి ఉండాలన్నారు. తద్వారా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవచ్చన్నారు. జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.సుభాషిణి మాట్లాడుతూ రక్తదానం విషయంలో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు స్పందించటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ.శ్రీనివాసరావు, అధ్యాపకులు కె.ప్రకాష్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 19 July 2018
epaper.andhrajyothy.com/c/30472244

## రక్త దానం ప్రాణదానంతో సమానం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** అన్ని దానాల కంటే రక్తదానం ప్రాణదానంతో సమానమని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగం అధ్యాపకుల సహకారంతో నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థుల రక్త నమూనా సేకరణ, రక్తదానంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం వల్ల మరొక ప్రాణాన్ని నిలబెట్ట వచ్చని పేర్కొన్నారు. రక్తదానం చేసే విద్యార్థులే కాకుండా ప్రతి విద్యార్థికి రక్త గ్రూపు తెలిసి ఉండాలని సూచించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జువాలజీ విభాగాధిపతి సుభాషిణి, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, అధ్యాపకులు కె.ప్రకాష్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలుకండి

**యన్‌టౌన్, జూలై 18 (ప్రభన్యూస్):** రక్తదానం ప్రాణదానంతో సమానమని కెబియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. కెబియన్ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్, రక్తదానంపై అవగాహన శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఆ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగం అధ్యాపకుల సహకారంతో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ పూర్తిగా రక్తానికి ప్రత్యామ్నాయంను కనుగొనలేకపోయారన్నారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు పోయిన సంఘటనల కోకొల్లలు ఉన్నాయన్నారు. అందుకనే ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రమాదాపు అంచునున్న ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. సుభాషిణీ మాట్లాడుతూ రక్తదాన విషయంలో కళాశాలకు చెందిన విద్యార్థులు స్పందించే తీరు అభినందనీ యమ న్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ కన్వీనర్ ఎంవీ. శ్రీనివాసరావు, అధ్యాపకులు వి. శేషగిరిరావు, కే. ప్రకాష్, పవన్ కుమార్, కళాశాల సిబ్బం ది తది తరులు పాల్గొన్నారు.



రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 19 July 2018
epaper.prabhanews.com/c/30472257

## రక్తదానం ప్రాణదానం



బ్లడ్‌గ్రూపింగ్ చేస్తున్న విద్యార్థులు

**వన్‌టౌన్:** రక్తదానం పుణ్యకార్యం అని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. ఆ కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుల సహకారంతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు బ్లడ్‌గ్రూపింగ్, రక్తదానంపై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ రక్తదానం వలన మరో ప్రాణాన్ని నిలబెట్టవచ్చన్నారు. రక్తదానం చేసే విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికి తమ బ్లడ్‌గ్రూప్ తెలిసి ఉండాలన్నారు. తద్వారా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవచ్చన్నారు. జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.సుభాషిణి మాట్లాడుతూ రక్తదానం విషయంలో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు స్పందించటం ఆనందంగా ఉంటుందన్నారు. తమ కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్, జువాలజీ విభాగాల సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతం చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రెడ్‌రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, అధ్యాపకులు కె.ప్రకాష్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సాక్షి Thu, 19 July 2018
epaper.sakshi.com/c/30472235

## రక్తదానంపై సదస్సు

ప్రజాశక్తి -వన్‌టౌన్

రక్తదానం ప్రాణదానంతో సమానమని కెబిఎన్ కళాశాల ప్రిన్స్‌పల్ డా.వీ.నారాయణరావు అన్నారు. బుధవారం కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు సహాకారంతో విద్యార్థులకు బ్లడ్‌గ్రూపింగ్, రక్తదానంపై అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పల్ డా.వీ.నారాయణరావు మాట్లాడుతూ.. రక్తదానంతో మరో ప్రాణాన్ని నిలబెట్టవచ్చన్నారు. ప్రతి ఒక్కరికి తమ బ్లడ్ గ్రూప్ తెలిసి ఉండాలని, తద్వారా ఆపదలో ఉన్నవారికి ఆదుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జువాలజీ విభాగాధిపతి వీ.సుభాషిణి, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, అద్యాపకులు కె.ప్రకాష్, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Thu, 19 July 2018
epaper.prajasakti.com/c/30472285